క్లుప్తంగా

ఆర్థికసాయం అందజేత

డిండి : మండల కేంద్రానికి చెందిన తవిటి కృష్ణమ్మ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందింది. కాగా పట్టణానికి చెందిన డిండి యువత చేయూత వారి ఆధ్వర్యంలో సోమవారం రూ.10 వేలు ఆర్థికసాయంగా మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో , ఏటి.కృష్ణదినేష్, శ్రీను,అంజి, శ్రీశైలం రమేష్ ఉన్నారు.

రూ.1.62లక్షల విలువైన మద్యం పట్టివేత

వేములపల్లి : ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన రూ.1.62లక్షల విలువైన 173 లీటర్ల మద్యాన్ని సోమవారం పోలీసులు పట్టుకున్నారు. వేములపల్లి మండలంలోని రావులపెంట గ్రామానికి చెందిన ఉత్తెర్ల మధు అనుమతులు లేకుండా తన ఇంట్లో మద్యం నిల్వ చేశాడు. విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం సాయంత్రం పోలీసులు దాడి చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. మద్యాన్ని స్టేషన్‌కు తరలించి మధుపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ విజయ్‌కుమార్ తెలిపారు.

ట్రస్మా పట్టణ కమిటీ ఎన్నిక

మిర్యాలగూడ : ట్రస్మా ఫేజ్ -1 పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివా పట్టణంలోని చైతన్యనగర్ న్యూ జనరేషన్ స్కూల్‌లో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా శ్రీపతి శ్రీనివాస్, సెక్రటరీగా సోమయ్య, కోశాధికారిగా పి. రాజు, ఉపాధ్యక్షులుగా ప్రవీన్‌కుమార్‌లతో పాటు మరికొంతమంది ఎన్నికయ్యారు. ఈ ఎన్నికను ట్రాస్మా జిల్లా అధ్యక్షుడు ఎం. రాం మోహన్, సెక్రటరీ జి. రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నూతన కమిటీ సభ్యులను సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారుతి అమరేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కె కె.జయరాజన్, జిల్లా లీగల్ అడ్వైజర్ మల్లు రవీందర్‌రెడ్డి, జిల్లా గేమ్స్ సెక్రటరీ రమేష్‌రెడ్డిలు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఫ్రాన్సిస్ చెరియన్‌లు అభినందనలు తెలిపారు.

పరీక్ష సామగ్రి అందజేత



పరీక్ష సామగ్రి అందజేస్తున్న నవీన్ కుమార్

త్రిపురారం : మండలంలోని కొణతాలపల్లి ప్రభుత్వ పాఠశాలలో ధర్మ రక్ష ఫౌండేషన్ ఉపాధ్యాక్షులు నర్సింగ్ స్వాతి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఫౌండేషన్ చైర్మన్ అనుముల నవీన్ కుమార్ పరీక్ష సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సిద్ధాంతి కృష్ణ, నర్సింగ్ సైదులు, దూళిపాళ సంపత్, లింగారెడ్డి, బలరాం రెడ్డి, మల్లె శ్రీదర్ రెడ్డి, ఆశావర్కర్ కాళ్యాణి, నాగరాజు, సర్వేష్, ఫణి, అశోక్, కృష్ణ పాల్గొన్నారు.

పది ఇసుక డంపులు స్వాధీనం



వివరాలు సేకరిస్తున్న ఆర్‌ఐ వెంకటేష్

దేవరకొండ : మండల పరిధిలోని తాటికోల్ గ్రామపంచాయతీ పరిధిలో పెద్దఎత్తున్న ఇసుక డంపులను సోమవారం అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సమాచారం మేరుకు దేవరకొండ పోలీసులు, రెవెన్యూ అధికారులు ఘటనా స్థలానికి చేరకొని ఇసుక డంపులను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను సేఫ్ కస్టడీ నిమిత్తం పోలీసుల సహకారంతో దేవరకొండకు తరలిస్తున్నట్లు ఆర్ఐ. వెంకటేష్ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక అక్రమం రవాణాకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు ఉంటాయని సీఐ.నర్సింహులు తెలిపారు. వారివెంట మాజీ సర్పంచ్ జూలూరి ధనలక్ష్మీ బాల్‌నారాయణగౌడ్ ఉన్నారు.

బీజేపీతోనే అవినీతి రహిత పాలన సాధ్యం



కాషాయం కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానిస్తున్న నివేదితారెడ్డి

పెద్దవూర : బీజేపీతోనే అవినీతి రహిత పాలన సాధ్యమని ఆపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కంకణాల నివేదితారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎన్ఎస్ఆర్ గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన లాబార్థీ అభియాన్ సంపర్క్ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం పలువురు వివిధ పార్టీల నుంచి బీజేపీలో చేరగా వారికి పార్టీ కండువాలను కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నర్సింహా, జిల్లా కార్యదర్శి శిరీష, ఎస్టీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి దినేష్‌నాయక్, నాయకులు పాల్తీ శంకర్‌నాయక్, సరేష్, ఆంజనేయులు, వీరేశం, పద్మ, నెహ్రూ, వెంకట్‌రెడ్డి, లింగారెడ్డి పాల్గొన్నారు.

శిలాఫలకానికే పరిమితమా!

- స్త్రీశక్తి భవన నిర్మాణానికి 2011లోనే నిధులు మంజూరు
- ఏఎమ్మార్పీ క్యాంపు కాలనీలో శంకుస్థాపన
- నీటిపారుదల శాఖ నుంచి అనుమతి విషయంలో అధికారుల నిర్లక్ష్యం
- అద్దెభవనంలో ఇబ్బంది పడుతున్న సిబ్బంది, మహిళలు



స్త్రీ శక్తి భవన నిర్మాణ శిలాఫలకం



అద్దెభవనంలో కొనసాగుతున్న స్త్రీశక్తి కార్యాలయం

గుర్రంపోడు : మండలకేంద్రంలోని స్త్రీ శక్తి భవన నిర్మాణం దశాబ్దకాలంగా శిలాఫలకానికి పరిమితమైంది. స్థల సేకరణ సమస్యతో నిధులు మంజూరైనా భవన నిర్మాణం ముందుకు సాగడం లేదు. 2011లో అప్పటి పంచాయతీరాజ్ శాఖా మంత్రి జానారెడ్డి మండలకేంద్రంలోని ఏఎమ్మార్పీ క్యాంపు కాలనీలో శంకుస్థాపన చేశాడు. రూ.25లక్షల నిధులు మంజూరు కాగా భవననిర్మాణ పనులు ప్రారంభించడానికి నీటి పారుదలశాఖ నుంచి స్థలం ఇవ్వడానికి అనుమతి లభించాల్సి ఉంది. ప్రభుత్వ స్థలం కావడంతో అప్పటికే ఆ స్థలం ప్రక్కన పోలీసు స్టేషన్, ఎంపీడీఓ, తహసీల్దార్, ఎమ్మార్పీ లాంటి భవన నిర్మాణాలు జరగడంతో స్థలం అప్పగింత లాంఛనమేని భావించారు. గతంలో జిల్లా కలెక్టర్ అనుమతి మాత్రమే అవసరం ఉండగా మారిన నిబంధనలతో నీటి పారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ అనుమతి పొందాల్సి ఉండటంతో తీవ్ర జాప్యం జరిగింది. అప్పటి నుంచి స్థలసేకరణలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తూనే ఉన్నారు. ప్రస్తుతం స్త్రీశక్తి భవనం ప్రస్తుతం అద్దె భవనంలో కొనసాగుతుంది. ఇరుకైన గదుల్లో రోజూ వచ్చే మహిళలు సమావేశాలు జరుపుకోవడం ఇబ్బందిగా ఉంది.

రెవెన్యూ అనుమతులు ఉన్నా

క్యాంపు కాలనీలో 378 సర్వే నంబర్‌లో ఎనిమిది గుంటల స్థలాన్ని సర్వే చేసి శిలాఫలకం వేసిన స్థలం సమీపంలోనే స్థలాన్ని రెండేళ్ల కిందటే రెవెన్యూ శాఖ నివేదిక అందజేసింది. మారిన అంచనా వ్యయంతో భవన నిర్మాణానికి రూ. 35లక్ష లు మంజూరయ్యాయి. చీఫ్ ఇంజనీర్ స్థాయిలో అనుమతులు ఆలస్యమవుతుండంతో ఇటీవల స్థానిక అధికారులు డీఆర్‌డీఓ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికైనా అధికారులు , ప్రజాప్రతినిధులు స్పందించి త్వరగా స్థల సేకరణకు అనుమతులు సాధించి భవన నిర్మాణం జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

సరైన వసతులు లేవు



ప్రస్తుత అద్దెభవనంలో సరైన వసతులు లేవు. మండలంలో అన్ని గ్రామాల నుంచి కార్యాలయానికి వచ్చే సంఘం మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. త్వరగా స్త్రీశక్తి భవన నిర్మాణం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

– తరి ఉమారాణి,
మండల సమాఖ్య అధ్యక్షురాలు

ప్రతి రైస్ మిల్లు ధాన్యం కొనుగోలు చేయాలి



మిల్లర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : పరిధిలోని ప్రతీ రైస్‌మిల్లులో ధాన్యం కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కొంతమంది రైస్‌మిల్లర్స్ మాత్రమే ధాన్యం కొనుగోలు చేయడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నార న్నారు. రోజుల తరబడి మిల్లుల వద్ద పడిగాపులు కాయాల్సిన దుస్థితి నెలకొందని, ధాన్యం వచ్చిన వెంటనే కొనుగోలు చేసి దిగుమతి చేసుకోవాలన్నారు. ఇప్పటికే రైతులు వర్షాలు లేక బోర్లు ఎండిపోయి పంటకు సరైన నీరు అందక నష్టపోయారని, ధర విషయంలోనైనా రైతులు లాభం చేకూరేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, కార్యదర్శి వెంకటరమణ చౌదరి పాల్గొన్నారు.

ఇఫ్తారు విందులో ఎమ్మెల్యే

ముస్లిం, మైనార్టీల రంజాన్ నెల మాసంలో 30రోజుల పాటు కఠోర దీక్షలు చేపట్టడం ఆరోగ్యానికి ఎంతో మేలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు విజయవంతంగా పూర్తిచేసుకోని అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఇలాంటి పవిత్ర రంజాన్ మాసంలో మీతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముఫ్తీలు ఇమ్రాన్, వలియుల్లా, కౌన్సిలర్ జావిద్, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవు

మిర్యాలగూడ : మిల్లర్లు ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవని సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసీల్దార్ జావిద్ హెచ్చరించారు. సోమవారం మిర్యాలగూడ పరిసర ప్రాంతాల్లోని పలు మిల్లులను సందర్శించి ధాన్యం నాణ్యతను ఆయన పరిశీలించి మాట్లాడారు. ధాన్యం మిల్లులకు రాగానే నాణ్యత పరిశీలించి వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. రైతులను సాయంత్రం వరకు వేచి ఉంచొద్దన్నారు. ధాన్యానికి మంచి ధర ఇచ్చి రైతులకు న్యాయం చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో మిల్లర్లు అలసత్వం వహించవద్దని సూచించారు. ఆయన వెంట ఆర్ఐ సురేందర్‌సింగ్ తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బోయగూడెం గ్రామంలో యాదవుల ఆరాధ్య దైవం శ్రీగంగమ్మతల్లి జారతలో ఆయన పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్సీకి ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూ జాతరలు మన సంస్కృతి, సంప్రదాయాలకు నిదర్శనమన్నారు. ప్రతి ఒక్కరూ భక్తిభావం అలవర్చుకోవాలని ఆయన సూచించారు. అనంతరం ఎమ్మెల్సీని కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజు యాదవ్, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, నాయకులు చల్లా కోటేష్, వెంకన్న, మల్లయ్య, లింగారెడ్డి, మురళి, బంగారయ్య, సత్యంరెడ్డి, మల్లారెడ్డి, దుర్గారెడ్డి, వెంకట్ రెడ్డి, కోటేష్, రామలింగయ్య పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా నిర్వహించాలి



అధికారులకు సూచనలు చేస్తున్న ఆర్డీఓ

వేములపల్లి : కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల పార్లమెంట్ ఎన్నికల నోటికేషన్ విడుదల చేసినందున అధికారులు ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని ఆర్డీఓ శ్రీనివాస్‌రావు అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు సలహాలు, సూచనలు చేశారు. ఎన్నికల నియమావళిని రాజకీయ పార్టీల నాయకులు తప్పక పాటించాలన్నారు. ఏప్రిల్ 15వరకు నూతన ఓటరు నమోదుకు అవకాశం ఉన్నందున అర్హత గల యువత ఆన్‌లైన్‌లో నూతన ఓటుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనలను పాటించని వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీనివాస్‌శర్మ, ఆర్ఐలు మహేందర్‌రెడ్డి, స్పందన, అయ్యపరెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం



హాలియా : ఇబ్రహీంపేటలో మొక్కలు నాటుతున్న వలంటీర్లు

హాలియా : పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సీహెచ్ రాజు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వం డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేట గ్రామంలో మూడోరోజు నిర్వహించిన ఎన్ఎస్ఎస్ (జాతీయ సేవా పథకం) శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా డిగ్రీ కళాశాల విద్యార్థులు గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని పలు వీధులో పిచ్చిమొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రంచేశారు. ఈ కార్యక్రమంలో ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంగీతరావు, అధ్యాయపకులు కవిత, పరమేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

మిర్యాలగూడ అర్బన్ : మండలంలోని కొత్తగూడెంలో కేఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ టూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శీతాకాల ప్రత్యేక శిబిరం సోమవారం ముగిసింది. ఈ సందర్భంగా కేఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భిక్షమయ్య మాట్లాడుతూ వారం రోజులుగా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు గ్రామంలో చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ నరేందర్‌రెడ్డి, ఐక్యూ ఏసీ కో ఆర్డినేటర్ ఈ.రామిరెడ్డి, ఫిజికల్ డైరక్టర్ పి.ప్రాన్సిస్, అధ్యాపకులు జి.నరేష్, విఘ్నేష్, లోకేష్, అంజిబాబు, మౌనిక, అశ్విన్, శాంతి పాల్గొన్నారు.

చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

డిండి : నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండల ఎంపీఓపై జరిగిన దాడికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ డ్యానియల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఎంపీఓపై జరిగిన దాడిని ఖండిస్తూ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఎంపీడీఓతో పాటు ఎంపీఓ రమేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఆయన వెంట ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమాలపై విచారణ జరిపించాలి



ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : వెనుకబడిన తరుగతుల సంక్షేమ హాస్టల్ వర్కర్లు విషయంలో జరిగిన అవినీతి అక్రమాలపై పూర్తి విచారణ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ లు డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలోని బీసీ బాలికల వసతిగృహం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం వారు మాట్లాడారు. పార్ట్ టైం వర్కర్లు అని కూడా చూడకుండా డబ్బులు తీసుకుని నియమనించారని ఆరోపించారు. ఇప్పటికైన కలెక్టర్ స్పందించి ఈ అవినీతిపై సమగ్ర విచారణ చేయించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి సైదానాయక్, రమేష్, ప్రసన్న, రవి, అశోక్, కవిత, కల్యాణి, అనిత పాల్గొన్నారు.

ప్రశాంతంగా పదోతరగతి పరీక్షలు



మిర్యాలగూడ : విద్యార్థులను తనిఖీ చేస్తున్న ఉపాధ్యాయులు



పెద్దవూర : పరీక్ష కేంద్రంలో విద్యార్థులను తనిఖీ చేస్తున్న ఇన్విజిలేటర్లు



పెద్దఅడిశర్లపల్లి : పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ నర్సింహులు

మిర్యాలగూడ : పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. పట్టణ, మండల పరిధిలోని 12 పరీక్షా కేంద్రాల్లో 2,662 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా పది మంది గైర్హాజరయ్యారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఆయా పరీక్షా కేంద్రాలను ఎంఈఓ బాలాజీనాయక్ సందర్శించి తనిఖీ చేశారు.

వేములపల్లి : పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమైనట్లు ఎంఈఓ బాలాజీనాయక్ తెలిపారు. ఆదర్శ పాఠశాలలో 94 మంది విద్యార్థులకు గాను 92 మంది హాజరు కాగా రావులపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 161 మంది విద్యార్థులకు గాను వందశాతం హాజరైనట్లు తెలిపారు.

ఇద్దరు గైర్హాజరు

హాలియా : అనుముల మండలంలోని హాలియా పట్టణంలో నాలుగు పరీక్షా కేంద్రాల్లో 725మంది విద్యార్థులకు గాను 723మంది విద్యార్థులు హాజరు కాగా ఇద్దరు విద్యార్థులు గైర్హాజర య్యారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అనుముల మండలశాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని నాలుగు పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు కూల్ వాటర్ పంపిణీ చేశారు.

పెద్దవూర: మండలంలో పదో తరగతి పరీక్షకు జెడ్పీహెచ్ఎస్‌లో ఇద్దరు విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఈఓ బాలునాయక్ తెలిపారు. జెడ్పీహెచ్ఎస్ లో 240 మంది విద్యార్థులు, న్యూకిడ్స్ పరీక్షా కేంద్రంలో 169 మంది విద్యార్థులను కేటాయించారు.

నాగార్జునసాగర్ : నందికొండలో పదో తరగతి పరీక్షకు వందశాతం హాజరయ్యారు. సెయింట్ జోసెఫ్ పరీక్ష కేంద్రంలో 170మందిని అలాట్ చేయగా వందశాతం హాజరయినట్లు పరీక్షల నిర్వహణ అధికారి కూర్మారెడ్డి తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో 139మంది విద్యార్థులను అలాట్ చేయగా వందశాతం హాజరయినట్లు చీఫ్ సూపరిండెంట్ శ్రీనివాస్ తెలిపారు.

త్రిపురారం : మండలంలో మొదటి రోజు నిర్వహించిన పదో తరగతి పరీక్షకు సోమవారం వంద శాతం విద్యార్థులు హాజరైనట్లు మండల ఎంఈఓ బాలాజీ నాయక్ తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200మంది విద్యార్థులకు 200 మంది, కంపాసాగర్ టీఎస్ మోడల్ స్కూల్‌లో 195మంది హాజరైనట్లు తెలిపారు.

నిడమనూరులో ఒక్కరు గైర్హాజరు

నిడమనూరు : మండలంలో సోమవారం నిర్వహించిన పదో తరగతి పరీక్షకు ఒక్కరు గైర్హాజరయ్యారైనట్లు ఎంఈఓ బాలునాయక్ తెలిపారు. నిడమనూరు మోడల్ స్కూల్‌లో 170కి 169 మంది, నిడమనూరు జెడ్పీహెచ్ఎస్‌లో 191కి 191మంది, ముకుందాపురం జడ్పీహెచ్ఎస్‌లో 60కి 60మంది విద్యార్థులు హాజరయ్యారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ వీరయ్య మూడు పరీక్ష కేంద్రాలను సందర్శించారు.

దేవరకొండ : దేవరకొండ పట్టణంలో అధికారులు మొత్తం 7పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా పరీక్షా కేంద్రాల్లో 1295మంది విద్యార్థులకు గాను 1290మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా ఐదుగురు విద్యార్థులు మొదటి రోజు పరీక్షకు గైర్హాజరైనట్లు ఎంఈఓ మాతృనాయక్ తెలిపారు.

పెద్దఅడిశర్లపల్లి : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్‌లో పదో తరగతి పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 336 మంది విద్యార్ధలకు వంద శాతం హాజరైనట్లు ఎంఈఓ తరి రాము తెలిపారు.

ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

మిర్యాలగూడ : రాష్ట్రంలోని ముదిరాజ్‌ల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని పట్టణ ముదిరాజ్ సంఘం పట్టణ సీనియర్ నాయకుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ మెరుగు రోశయ్య హర్షం వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో నాయకులు బంటు లక్ష్మీనారాయణ, కోల వెంకన్న, బంటు వెంకటేశ్వర్లు, దుర్గాప్రసాద్, శ్రీనివాస్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

టెయిల్‌పాండ్ వద్ద పోలీసుల తనిఖీలు



అడవిదేవులపల్లి : వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

అడవిదేవులపల్లి : పార్లమెంటు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున తెలంగాణ-ఆంధ్రా సరిహద్దు అయినా అడవిదేవులపల్లి గ్రామ సమీపంలోని టెయిల్‌పాండ్ వద్ద సోమవారం ఎస్ఐ హరిబాబు ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా తనిఖీలను నిర్వహించారు. ఆంధ్రా నుంచి తెలంగాణలోకి డబ్బులు, బంగారం, మద్యం తీసుకురావద్దని పేర్కొన్నారు. ఎన్నికలు ముగిసేంత వరకు తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబల్ రమేష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

కొండమల్లేపల్లిలో..

కొండమల్లేపల్లి : పట్టణ కేంద్రంలో సోమవారం సాయంత్రం ఎస్ఐ రామ్మూర్తి ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలన్నారు. ఎ ఈ తనిఖీల్లో సిబ్బంది వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం

నిడమనూరు : మండలంలోని ఎర్రబెల్లిలో సోమవారం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను జెడ్పీటీసీ నందికొండ రాజేశ్వరి ప్రారంభించారు. మూడు రోజుల పాటు రాత్రివేళల్లో ఫ్లడ్ లైట్ల వెలుతురులో నిర్వహించనున్నారు. ఎర్రబెల్లి లింగమంతులస్వామి జాతర సందర్భంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ముల్క సుగుణ, శ్రీనివాసరెడ్డి, నందికొండ మట్టారెడ్డి, శేఖర్‌రెడ్డి ఉన్నారు. అలాగే ఈ గుట్టను సీఐ జనార్దన్ సందర్శించారు. జాతర సందర్భంగా తీసుకోవాల్సిన చర్యల కోసం సీఐ జనార్దన్, ఎస్ఐ గోపాలరావులు సందర్శించి, చైర్మన్ మట్టయ్యతో చర్చించారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామంలో శ్రీ మాద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవం సోమవారం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ప్రతిష్ఠించే మహాగణపతి, అమ్మవారు, సుబ్రమణ్య స్వామి, ఆంజనేయ స్వామి, నవగ్రహా, అన్నపూర్ణ సహిత కాశీవిశ్వేశ్వరుడి విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్ధాంతి బేతోజు సత్యనారాయణ శాస్త్రీ, ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నిభిమోజు నాగార్జునాచారి, చేర్యాల వెంకటాచారి, గడగోజు చంద్రశేఖర్, గోవర్ధనాచారి, సైదాచారి, శ్రీనివాస్, నర్సింహ్మాచారి పాల్గొన్నారు.

విద్యార్థులు ఆరోగ్యంపై శ్రద్ధ కనబర్చాలి



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

దేవరకొండ : విద్యార్థులు తమ ఆరోగ్యంపై వ్యక్తిగత శ్రద్ధ కనబర్చాలని దేవరకొండ ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవి అన్నారు. సోమవారం కళాశాలలో హెల్త్ భాగ్య కార్యక్రమంలో భాగంగా వైద్యసిబ్బంది విద్యార్థులకు, కళాశాల అధ్యాపకులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రక్తంలో హిమోగ్లోబిన్ శాతం తక్కువ ఉండడంతో కలిగే అనార్థాలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రామరాజు, డాక్టర్ ఉషారాణి, మౌనిక, లింగారెడ్డి , రేణుక పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



దేవరకొండ : పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ



హాలియా : పంగవానికుంటతండాలో అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ రమాదేవి

పెద్దవూర : పౌష్టికాహారంతోనే గర్భిణులు, బాలింతలతో పాటు కడుపులో ఉన్న బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఐసీడీఎస్ అనుముల ప్రాజెక్టు సీడీపీఓ గంధం పద్మావతి అన్నారు. సోమవారం మండలంలోని చలకుర్తి సెక్టార్ పరిధిలోని చలకుర్తి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గౌసియాబేగం, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

దేవరకొండ : గర్భిణులు, బాలింతలు రక్తహీనతకు గురికాకుండా పౌష్టికాహారం తీసుకోవాలని దేవరకొండ ఐసీడీఎస్ సీడీపీఓ అనురాధ అన్నారు. సోమవారం దేవరకొండ మండల పరిధిలోని గొట్టిముక్కల, తాటికోల్ గ్రామాల్లో నిర్వహించిన పోషణ పక్షోత్సవాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ , సూపర్‌వైజర్లు చిట్టెమ్మ, రాధ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండలంలోని రాజవరం సెక్టార్ పరిధిలోని యల్లాపురం, యల్లాపురంతండాలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సూపర్‌వైజర్ యాదమ్మ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు, పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని సీతారాంపురం అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు షభానా, షహీన్, గౌసియా, ఆయాలు పాల్గొన్నారు.

చిరుధాన్యాల్లో పోషక విలువలు

హాలియా : ఐసీడీఎస్ అనుముల ప్రాజెక్టు ఆధ్వర్యంలో సోమవారం అనుముల మండలంలోని పేరూర్, పంగవానికుంట, పంగవానికుంటతండా గ్రామాల్లో నిర్వహించిన పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమాదేవీ, హెచ్ఎం వెంకట్‌రెడ్డి, అలివేలు, సైదయ్య, ఉన్నారు.

నాగార్జునసాగర్ : పోషణ్ పక్వాడా మాసోత్సవాలను పురస్కరించుకోని నందికొండ పైలాన్‌కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీఓ గంధం పద్మ ఆధ్వర్యంలో సోమవారం పోషణ్‌పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పౌష్టికాహారం గురించి బాలింతలకు, కిశోరబాలికలకు, గర్భిణులకు వివరించారు. ఆకుకూరలు, తృణధాన్యాలు, ఆరోగ్యకరమైన అలవాట్లు, నీటి పరిశుభ్రత, డయేరియా తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు వెంకటాయమ్మ, ఆదిలక్ష్మీ, పర్వీణ్, పుష్ప, సరళ, సైదమ్మ, నయీమ్‌నిస్సా, నిరమ్మల, పాల్గొన్నారు.

నిడమనూరు: మండల కేంద్రంలోని అంగ్‌వాడీ కేంద్రం-1లో సోమవారం పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. సీడీపీఓ పద్మావతి హాజరై పోషకాహారం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సైపర్‌వైజర్ సైదాబేగం, అంగన్వాడీ టీచర్లు వహీదా, రాజేశ్వరి, ఝాన్సీ, పద్మజ పాల్గొన్నారు.